శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

కామాక్షితాయి సేవలో మ్యూజిక్ డైరక్టర్ కోటి

బుచ్చి అక్టోబర్ 16 ప్రభాతవార్త పవిత్రపు ణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జు న స్వామి,కామాక్షితాయి అమ్మవారిని ప్రముఖ సంగీత దర్శకుడు కోటి దర్శించుకున్నారు. ఆయన వెంట నెల్లూరు రంగనాథస్వామి వారి దేవస్థానం చైర్మన్ ఇలపాక శివకుమార్ ఆచారి తదితరులున్నారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయు డు దేవస్థానం ఇఒ డబ్బుగుంట వెంక టేశ్వర్లు అతిథులను స్వాగతించారు. వారి గోత్రనామాలతో పూజలు చేసి వారిని శేషవస్త్రములతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

బాల్య వివాహాలను అరికట్టి బాలికల్ని రక్షిద్దాం

కావలి, అక్టోబరు 16 ప్రభాతవార్త బాల్య వివాహాలను అరికట్టి ఆడపిల్ల ల ను రక్షించుకుందామని కావలి సీనియర్ సివిల్ జడ్జి పి.శోభ తెలిపారు. కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని శ్రీ సా యి జూనియర్ కళాశాలలో ఆదివారం అవగాహన సదస్సు జరిగింది.ఈ సద స్సులో న్యాయమూర్తి పాల్గొని చట్టా లపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో అడిషినల్ జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ అన్నపూర్ణశ్రీ మా ట్లాడుతూ బాలికలు బాగా చదువుకోవాలన్నారు. సమాజంలో ఉత్తమ మహిళలుగా రాణించి దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ సదస్సులో కావలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాటా సురేంద్రరెడ్డి, ఎజిపి సుబ్బా నాయుడు, న్యాయవాది ఐ.సాయిప్రసాద్, కళాశాల కరస్పాండెంట్ బత్తిన అయ్య లరెడ్డి, విద్యార్థులు పాల్గొ న్నారు. క్యాండిల్స్ వెలిగించి బాలికల్ని రక్షిద్దాం–బాలికలను కాపాడుకుందాం అం టూ నినాదాలు చేశారు.

బాల్య వివాహాల వలన అనేక అనర్థాలు

కోవూరు, అక్టోబర్16,ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల్లో వివాహ వ్యవస్థపై తల్లిదండ్రుల్లో ఆశించిన మేర అవగాహన లేకపోవడంతో బాల్య వివాహాలు జరుగుతున్నాయని, దీని వలన అనేక అనర్థాలు ఉన్నాయని సీనియర్ సివిల్ జడ్జి వైజే పద్మశ్రీ అన్నారు. కోవూరులోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ సముదాయంలో ఆదివారం బాల్య వివాహాల చట్టంపై న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటకుండానే బాలికలకు బలవంతంగా వివాహం చేయడం వలన వారికి అనేక ఆరోగ్య పరమైన సమస్యలు వస్తాయన్నారు. బాలికలకు 18 సంవత్సరాలు, బాలురుకు 21 సంవత్సరాలు దాటితేనే వివాహం చేయాలని, బాల్య వివాహాలు జరపడం చట్టప్రకారం నేరమన్నారు. ప్రతి విద్యార్థిని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ముఖ్యంగా మహనీయుల జీవిత చరిత్రలను ఆదర్శంగా తీసుకుని ఆ బాటలో పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి జె. కచ్చాయని, లోక్ అదాలత్ సభ్యులు న్యాయవాది రాంబాబు, ఏఎస్‌డబ్ల్యూ మనోజ్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమాధికారులు పద్మ, సుప్రజ మేరీ, వెంకట్రావు, తదితరులు ఉన్నారు.

ప్రతి రైతుకు ఈకెవైసి తప్పనిసరి

అల్లూరు, అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతి రైతు ఈకెవైసి తప్పని సరిగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాక ర్‌రాజు తెలిపారు. అల్లూరు మండల వ్యవసాయ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఖరీ ఫ్ సీజన్‌కు సంబంధించి, ఈకెవైసి నమోదుకు చివరి రోజు అల్లూరు మండలానికి రావడం జరిగిం ద న్నారు. అల్లూరు మండలంలోని వ్యవసాయాధికారులకు చివరి రోజు ఈకెవైసి వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈకెవైసి నమో దు చేసుకోవడం వల్ల ఏ పంట వేస్తున్నారో నమోదు చేయడం, ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే నష్టాన్ని ఇన్సూరెన్స్ ద్వారా పొందటం, సున్నా వడ్డీ రుణాలు, వ్యవసాయ రుణాలు, పియం కిసాన్, రైతు భరోసా, ఇన్‌కమ్ టాక్స్ చూపించుకోవాలన్నా,వ్యవసాయం చేస్తున్న రైతు అకస్మాత్తుగా మరణిస్తే ప్రభుత్వం ద్వారా వచ్చే ఏడు లక్షలు పొందాలంటే ప్రతి రైతు వేలి ముద్ర వేసి ఈకెవైసి నమోదు చేసుకున్న వెంటనే వచ్చే పంట నమోదు పత్రం ద్వారా ఈ పథకాలన్ని రైతుకు అందుతాయని తెలిపారు. రబీ సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమయ్యే విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించేందుకు సర్వం సిద్ధం చేశామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అల్లూరు మండల వ్యవసాయాధికారి వేణుగోపాలరావు, సిబ్బంది ప్రత్యూష, తదితరులు పాల్గొన్నారు.

పిడూరులో గడపగడప ప్రభుత్వం సక్సెస్

మనుబోలు, అక్టోబరు 16 ప్రభాతవార్త: మండలంలోని పిడూరు గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, ఫుడ్ ప్రాససింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి రెండో రోజు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం సక్సెస్ అయింది. వ్యవసాయ మంత్రి గోవర్ధన్‌రెడ్డి ఆస్ట్రేలియా నుండి నెల్లూరు రాగానే నేరుగా పిడూరు గ్రామంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పునఃప్రారంభించారు. ఆదివారం మిట్ట ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రికి మన్నెమాల సాయిమోహన్‌రెడ్డి, మన్నెమాల నిరంజన్‌రెడ్డి, సర్పంచ్ కోట్లపాటి చెంచుముని ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేయడం వల్ల గ్రామాలలో ధైర్యంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గతంలో పిడూరు గ్రామం వచ్చినప్పుడు ఇక్కడ వీధులు ఆధ్వానంగా వున్నాయని ఇప్పుడు వేసిన సిమెంటు రోడ్లు మన ప్రభుత్వం చేసిన అభివృద్ధి అన్నారు. ప్రతి కుటుంబంలో అమ్మఒడి, జగనన్న చేయూత, రైతు భరోసా, వైఎస్ఆర్ ఆసారా పథకాలు తమ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రతి కుటుంబంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన పథకాల వల్ల లబ్ది జరిగిందని తెలిపారు. కొందరు నాయకులు పనిబాట లేకుండా పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నారని వాళ్లు చేసే విమర్శలు అర్థం లేదని ఖండించారు. పిడూరు గ్రామంలోనే ప్రతి కుటుంబానికి 5 లక్షలు రూపాయలు లబ్ది జరిగిందని వారి పేర్లు చదివి వినిపించారు. మిట్టలో మంత్రికి హారతులు పట్టడం, ఓ విద్యార్థి పూలవేయడం కనిపించింది. ఆ గ్రామ మాజీ సర్పంచ్, వైసిపి నాయకులు మన్నెమాల సాయిమోహన్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం మంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం విశేషం.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ డైరెక్టర్ దాసరి భాస్కర్‌గౌడ్, ఎంపిపి గుండాల వజ్రమ్మ, ఎంపిడివో గండవరపు వెంకటేశ్వర్లు, వైకాపా మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్‌రెడ్డి, వైసిపి నాయకులు కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, ఏడెం మల్లికార్జునరెడ్డి, ముంగర రవీంద్రరెడ్డి, నెల్లూరు హర్షవర్ధన్‌రెడ్డి, మారంరెడ్డి ప్రదీప్‌రెడ్డి, కొండూరు రామచంద్రారెడ్డి, కొండూరు జనార్దన్‌రెడ్డి, గిద్దంటి రమణయ్య, వేలూరు వెంకట కృష్ణారెడ్డి, దాసరి మహేంద్రవర్మ, పాల్గొన్నారు.

సోమశిల జలాశయానికి భారీగా వరదప్రవాహం

అనంతసాగరం,అక్టోబర్16,ప్రభాతవార్త: జిల్లా వరప్రసాదిని అయిన సోమశిల జలాశయానికి భారీగా వరద నీరు పోటెత్తుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు జలాశయానికి వరదనీరు క్రమక్రమంగా పెరుగుతోంది. ఆదివారం ఉదయం 75.449టిఎంసిలు వరదప్రవాహం నమోదు కాగా, మధ్యాహ్నం 71,838 టిఎంసిలు, సాయంత్రానికి 73,239టిఎంసిలునమోదైంది. 8క్రస్ట్‌గేట్ల ద్వారా 85వేల క్యూసెక్కుల వంతున నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కండలేరు వరదకాలువ ద్వారా 1200, ఎన్ఎఫ్‌సి కాలువ ద్వారా 400క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయంలో 66.62టిఎంసిల నీరు నిల్వ ఉందని అధికారులు తెలిపారు.

శ్యామ్ ప్రసాద్‌రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలి

వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

వెంకటాచలం అక్టోబర్ 16 ప్రభాతవార్త తూర్పు రాయలసీమ,పట్టభద్రులు,రాయలసీమ ఉపాధ్యాయలు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటి చేస్తున్న వైఎస్ ఆర్‌సిపి అభ్యర్థులు పేర్నేటి శ్యామ్ ప్రసాద్,పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి గెలుపు ప్రతి కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సూచించారు.ఆదివారం సర్వేపల్లి నియోజకవర్గంలో వైసిపి నాయకులు కార్యకర్తలతో చెముడుగుంట వద్ద ఉన్న శ్రీడ్స్ కళ్యాణ మండపములో పరిచయ కార్యక్రము నిర్వహించారు.అనంతరం జరిగిన సభలో మంత్రి కాకాణి మాట్లడుతూ ప్రకాశం,చిత్తూరు,నెల్లూరు,జిల్లాలకు సంబందించిన పట్టభద్రులు,ఉపాధ్యాయలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన జిల్లా వాసుల గెలుపుకు కృషి చేయలన్నారు.2019 నవంబర్ 1 నాటికి డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులను గ్రామాలు వారిగా గుర్తించి ప్రతి ఒక్కరకు ఓటు నమోదు చేయాలని సూచించారు.మండలాలు,గ్రామాలు వారిగా ప్రత్యేక అదికారులను నియమించి ఓటర్లను గుర్తించి నమోదు కార్యక్రము వేగవంతం చేయలన్నారు.రేపటి నుండి కార్యకర్తలు ఎమ్మేల్సీ ఓటు నమోదుకు శ్రీకారం చుట్టాలన్నారు.ఎమ్మేల్సీ ఎన్నికల్లో సర్వేపల్లి నియోజకవర్గం అత్యదిక మోజర్టీ సాదించి సర్వేపల్లి సత్తా చాటాలన్నారు.ఎమ్మేల్సీ ఎన్నికల్లో పోటి చేస్తున్న ఇద్దరు వ్యక్తులు మంచి వ్యక్తులను గెలిపించి శాసన మండలికి పంపితే జిల్లాను అభివృద్ధి పదములో నడిపించేందుకు కృషి చేస్తారన్నారు.శ్యామ్ ప్రసాద్ మాట్లడుతూ ప్రతి ఒక్కరు పట్టభద్రులు డిగ్రీ పూర్తి అయిన విద్యార్థులు తమ ఓటును నమోదు చేసుకోని తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. చంద్రశేఖర్‌రెడ్డి మాట్లడుతూ ప్రభుత్వ,ప్రవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయలు అందరిని కలుపుకోని ఎమ్మేల్సీ ఎన్నికల్లో తనకు ఓటు వేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈకార్యక్రములో సర్వేపల్లి నియోజకవర్గంలో జడ్పిటిసి సభ్యులు, ఎంపిపిలు,సర్పంచ్‌లు,ఎంపీటిసి సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో నేరనివారణకు పటిష్ట భద్రతాచర్యలు

శివారు ప్రాంతాలలో గస్తీ ఏర్పాటుచేయాలి
బహిరంగ మద్యం,నిర్మానుష్య ప్రదేశాలు, పాత భవనాలలో అసాంగిక కార్యక్రమాల నివారణకు ప్రత్యేకదృష్టి
జిల్లా ఎస్.పి విజయరావు ఆదేశం

నెల్లూరు కోర్పోరేషన్,అక్టోబర్16,ప్రభాతవార్త: జిల్లాలో నేరనివారణకు అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్.పి విజయరావు అన్ని పోలీస్‌స్ స్టేషన్ల అదికారులకు ఆదేశించారు.ఆదివారం పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన టెలీ కాన్ఫిరెన్సులో ఆయన ఈసందర్భంగా మాట్లాడతూ నెల్లూరు జిల్లా పోలీసులు ప్రజల శాంతి భద్రతల పరిరక్షణే అక్ష్యంగా విధులు నిర్వహించాలని తెలిపారు.సస్పెక్టు, రౌడీ,కేడి,బి.సి షీట్సు ఉనవారిపై ప్రత్యేక నిఘా వుంచాలని ఆదేశించారు.వారితో ప్రతివారం కౌన్సిల్ నిర్వహించాలని పేర్కొన్నారు.నేరాలకు పాల్పడిన వారిపై రౌడి షీటు ఓపన్ చేయడానికి ఉపేక్షించే దిలేదని హెచ్చరించారు.ప్రజలకు భద్రతా,బరోసా కల్పిస్తూ నేరపూరిత కార్యక్రమాలు జరగకుండా కట్టడి చేసేందుకు జిల్లాలో పక్కాగా విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలన్నారు.రాత్రి,పగలు బీట్లు ముమ్మరం చేయాలని తాళం వేసిన ఇళ్ళు సివారు ప్రాంతాలలో గస్తీ పెంచి నేరాల నియంత్రించేందుకు తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవనంపై జిల్లా పోలీసులు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని చెప్పారు.నిర్మానుష్య ప్రాంతాలు పట్టణ ప్రాంతా లు,రైల్వే స్టేషన్లు,శివారు ప్రాంతాలు,బస్టాండ్ ప్రాంగణాలు వంతెనలు కల్వర్టులు అటవీ ప్రాంతాలు పార్కులు అహదారులు,పాడుబడిన భవనాలలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయాలని తెలిపారు .ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ అణువణువునా క్షుణ్ణంగా సోదాలు నిర్వహించి మద్యం,ఇసుక,గుట్కా,అక్రమ రవాణాపై అడ్డుకట్ట వేయాలని పేర్కొన్నారు.డంక్‌అండ్ డ్రైవ్,ట్రిపుల్ రైడ్, పత్రాలు లేని వాహనాలు,నంబర్ ప్లేట్‌లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కొరడా ఝుళిపించాలన్నారు.షాపులు,వీధులు అపార్ట్ మెంటు లు,పట్టణ,గ్రామాలలో తప్పకుండా సి.సి కెమేరాలను సంబందిత వారే ప్రజలను కోరారు.జిల్లా వ్యాప్తంగా వున్న బ్లాక్ స్పాట్‌లలో హైవే పైన హెచ్చరిక బోర్డులు,రేడియం స్టిక్కర్లు,ఇసుక డ్రమ్ములతో ఏర్పాటు,స్టాఫర్స్ ఏర్పాటు వంటి పలు వినూత్న కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అదికారులకు సూసించారు.స్పీడు లెన్సు గన్సు,బీట్లు ఎనలైజర్లపై పలు సూచనలు ఇచ్చి రోడ్డు ప్రమాదాలు తగ్గించాలని ఆదేశించారు.జిల్లాలో ఎటువంటి చట్ట విరుద్ధ అసాంఘిక కార్యకలాపాల గూర్చి సమా చారాన్ని టోల్‌ఫ్రీ నెంబర్ డైల్ 100ద్వారా కాని లేదా స్తానిక పోలీస్ స్టేషన్‌లకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

సమస్యలపై సత్వరమే స్పందించండి

మర్రిపాడు, అక్టోబర్16,ప్రభాతవార్త: గ్రామాల్లో ప్రజల సమస్యలను సత్వరమే స్పందించి పరిష్క రించేలా ప్రనత్యేక చొరవ చూపాలని ఆత్మకూరు శాసన సభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు .ఆదివారం మండలంలోని చిలకపాడు సచివాల పరిధిలోని ఏపిలగుంట, చిలకపాడు గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్నిచేపట్టారు. ఓ వైపు వర్షం వస్తున్నా లెక్కచేయక ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఇం టింటికి తిరుగుతూ అప్యాయంగా పలకరిస్తూ సమ్యలను అడిగి తెలుసుకున్నారు. తొలుత స్థానిక నాయకులు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమఫలాలు అందుతున్న తీరుతెన్నులను ఆరా తీశారు. గ్రామంలో వాలంటీర్ల పనితీరు ఎలా ఉందంటూ , ముఖ్యమంత్రి జగనన్నకు ఏం చెప్పాలంటూ వారితో మాట్లాడారు. అనంతరం నిర్ణీత గడువులో సమస్యలు పరిష్కరించి మరలా 60 రోజుల అనంతరం పరిష్కారం కాని వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గం నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథార్టిలో విలీనం కావడం శుభపరిణామమన్నారు. తద్వారా అదనంగా దాదాపు 15వేల ఇళ్ళు రానున్నాయన్నారు. అర్హులైన ఇళ్ళు లేని ప్రతి పేదవానికి పక్కాగృహం మంజూరు చేస్తామన్నారు. ఇందుకోసం అర్హులైనవారు దరఖాస్తు చేసు కోవాలన్నారు. చిలకపాడులో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మండలంలోని తిమ్మాయ పాళెంలో ఇటీవల అగ్నిప్రమాదానికి గురై ఇళ్ళు కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి మంజూరైన నగదు సాయాన్ని అందించారు. ప్రభుత్వం ద్వారా పక్కా ఇళ్ళు మంజూరు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఒఎస్‌డిఒ చెన్నయ్య, సిఐ ఎం. నాగేశ్వరరావ్, ఎస్ఐ రాజేష్, ఎంపిడిఒ నాగమణి, తహసిల్దార్ హేమం త్‌కుమార్, వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ బి.సుబ్బారెడ్డి, మండల నాయకులు జి.శ్రీనివాసులునాయుడు, రామకృష్ణారెడ్డి, ఎస్.మోహన్‌రెడ్డి, ఎం.లక్ష్మీరెడ్డి, చిలకపాడు సర్పంచ్ రమాదేవి, ఏపిలగుంట సర్పంచ్ కె.నా రాయణరెడ్డి, మాజీ సర్పంచ్ బి.నారాయణరెడ్డి, వైఎస్ఆర్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్యవివాహాలకు నిరసనగా కొవ్వొత్తులతో ర్యాలీ

చేజర్ల,అక్టోబర్16,ప్రభాతవార్త: బాల్యవివాహాలను నిరసిస్తూ చేజర్ల మండలంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయా గ్రామాల్లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు . ఐసిడిఎస్ సిడిపిఒ మురగళ్ళ అన్నపూర్ణ సూచన మేరకు మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు వారి ప్రాంతాల్లో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. బాల్యవివాహాలు వద్దు – సరైన సమయంలోనే వివాహాలు ముద్దు అంటూ నినాదాలు చేస్తూ గ్రామాల్లోని వీధుల్లో ర్యాలీ నిర్వహించారు .బాల్యవివాహ రహిత భారతదేశంగా రూపుదిద్దాలన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు. గ్రామాల్లోని కిషోరబాలికలు , తల్లిదండ్రులతో కలసి ప్లకార్డు చేబూని నినాదాలు చేస్తూ ఈ ర్యాలీ నిర్వహించారు. సమాజంలో అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అంగన్‌వాడీ కార్యకర్తలు పేర్కొన్నారు . బాల్యవివాహాలు చేయడం వలన కలిగే అనర్థాల గురించి వివరించారు. సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగంపంతులు బాల్యవివాహాలను అరికట్టాలని ఎంతగానో పోరాడారన్నారు. చిన్నవయసులో తల్లిదండ్రులు పెళ్ళిప్రయత్నాలు చేసినా 1098 కు లైదా 100కు ఫోన్ చేసి సమాచారం అందిస్తే ఐసిడిఎస్, ఐసిపిఎస్, పోలీస్ సిబ్బంది వివాహాలు జరగకుండా అడ్డుకుంటారన్నారు. కిషోరబాలికలు సరైన వయసు వచ్చేంతవరకు వివాహాలు చేసుకోమని తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు వై.సుబ్బరత్నమ్మ, ఎ.లక్ష్మి, పి.వరలక్ష్మి, పి.పాపమ్మ, పి.కృష్ణవేణి , వి.లావణ్య, ఎం.దొరసానమ్మ, సి.హెచ్.పద్మ, వెంకటరత్నమ్మ, జ్యోతి, రాజ్యలక్ష్మి, ప్రమీల, అనూరాధ, వేణుమాధవి, కామేశ్వరి , నాగరత్నమ్మ, పెంచలమ్మ, ప్రసన్న , జమీలాబీ, నిర్మల , మమత, భాగ్యలక్ష్మి, పెంచలరత్నమ్మ , అన్ని గ్రామాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు .

వాకర్స్ మిత్రులకు ఉచిత వైద్య పరీక్షలు

నెల్లూరుటౌన్,అక్టోబరు 16 ప్రభాతవార్త: ఏసి సుబ్బారెడ్డి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఎనెల్ స్పెషా లిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో వాకర్స్ మిత్రులకు దాదాపు 347 మందికి బిపి,షుగర్, ఈసిజి పరీక్షలు ఆదివారం ఉచి తంగా నిర్వహిం చామని,వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కట్ల రఘురాం ముదిరాజ్ తెలిపారు. ఈనంధర్భంగా కార్డియాలజీ డాక్టర్ కులారి నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ప్రతినెల నిర్వహిస్తున్న ఉచిత మెడికల్ క్యాంపులకు తమ హస్పిటల్ వైద్యులను,సిబ్బందిని ఆహానించి వారికి సేవచేసే భాగ్యం కల్పించడం చాలా సంతోషం అన్నారు.కరోనా బారిన పడిన చాలా మంది గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రులకు వెళ్లి వైద్యులను ఆశ్రయిస్తున్నారన్నారు.రోజూ 30 నిమిషాలపాటు వ్యాయమం చేస్తే గుండెసంబధిత వ్యాధులు దరిచేరవన్నారు.నెల్లూరు ఏసి సుబ్బారెడ్డి స్టేడియంకు 60 వయస్సు పై బడిన వారు వాకింగ్‌కి వస్తుంటారన్నారు.బిపి లెవెల్స్,షుగర్ లెవెల్స్ ఏవిధంగా ఉండాలనే అవగాహన ఈపరీక్షలు ద్వారా తెలుసుకోవచ్చున్నారు.ఈకార్యమ్రంలో గౌరవఅధ్యక్షులు కిలారి తిరుపతినాయుడు,కోశాధికారి దాసరి అనంతరామారావు,మాజీ అధ్యక్షులు వేలూరు రంగారావు,బాసం శేషగిరిరావు,ఆర్‌సి రాఘవేంద్రషెట్టి,ఏకోల్లు రాఘవరెడ్డి,విద్యుత్‌శాఖ,రిటైడ్ డిఈ,బీసి సంఘం జిల్లా అధ్యక్షులు పలమల శ్రీహరి,సుధాకర్‌చౌదరి,తలారి బాలసుధాకర్,ప్రసాద్‌బాబు,గఫర్,సుబ్బరాజు,కుంకాల దశరథ నాగేంద్రప్రసాద్ కార్యక్రమం నిర్వహించారు.ఎనెల్ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు.

తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ సహాయకులు లేక ఇబ్బందులు

బిట్రగుంట, అక్టోబరు 16 ప్రభాతవార్త: బోగోలు మండల తహశీల్దార్ కార్యాలయంలో దాదాపు మూడు సంవత్సరాల నుండి రెగ్యులర్‌గా సీనియర్ సహాయకుడు లేకపోవడంతో పాలనాపరమైన అంశాలలో తీవ్ర జాప్యం జరుగుతోంది. గతంలో ఇక్కడ పనిచేసిన సీనియర్ సహాయకుల్ని కావలి ఆర్డీవో కార్యాలయానికి డిప్యూటేషన్‌పై పంపించిన అనంతరం ఈ పోస్టు ఖాళీగా వుంది. ప్రస్తుతం మండలంలో భూముల రీసర్వే జరుగుతుండటంతో రికార్డుల నిర్వహణ, కొత్త పాస్‌పుస్తకాల జారీ, అకౌంట్స్, కీలకమైన సివిల్ సప్లయిస్ నిర్వహణ వంటి అంశాలతో సీనియర్ సహాయకులదే ప్రధాన పాత్ర. ఈ పోస్టు ఖాళీగా వుండటం వల్ల కార్యాలయంలో ప్రతి పని కూడా ఆలస్యంగా జరుగుతుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించికార్యాలయానికి ఎంతో కీలకమైన ఈ పోస్టును భర్తీ చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది.

బాల్య వివాహాల రహిత అవగాహన ర్యాలీ

ఉదయగిరి అక్టోబర్ 16 ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ సూచనల మేరకు మండల కేంద్రమైన ఉదయగిరిలో వైద్య ఆరోగ్యశాఖ అంగన్ వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో బాల్యవివాహాల రహిత దేశంగా మార్చాలని అవగాహన ర్యాలీ నిర్వహించారు. బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాల గురించి సూచాప్రాయంగా చెబుతు,దాని గురించి అవగాహన కల్పిస్తు బాల్య వివాహాలు చేయడం వలన సంతానవైఫల్యాలు, తల్లి యొక్క అనారోగ్యం, ఆవిధమైన బాల్యవివాహాలు చట్ట విరుద్ధమని వాటి వలన ప్రజలలో ఉన్న మూడు నమ్మకాలు తొలగించుకోవాలని తెలిపారు.ఎక్కడైనా ఎవ్వరైనా బాల్యవివాహాలు ప్రోత్సహిస్తుంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు చాందుబేగం, జాబీన్,సంజీవరాణి, సుజాత, ఎఎన్ఎం నూర్జాహాన్, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ఎడ్నమ్మ ట్రస్టు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణి

దుత్తలూరు,అక్టోబర్16,ప్రభాతవార్తః ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుత్లలూరు సెంటర్‌లో గల షేకిన ప్రార్ధనా మందిరంలో అంగాలలో పరిచర్య చేస్తున్న ఫాస్టర్లకు బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ ఎడ్వర్డు మాట్లాడుతూ ఈసంస్త ద్వారా గత కొన్నేళ్ళుగా అనేక కార్యక్రమాలు చేపట్టామని ఈసంవత్సరం సేవకులకు బియ్యం పంపిణీ చేయడం జరిగిం´న్నారు.మందలపల్లి గ్రామంలో గతంలో సైతం స్తానికులకు బియ్యం పంపిణీ చేశామన్నారు.ఫౌండేషన్ సేవలు మరింత విస్తృతం చేసి సేవాకార్యక్రమాలు చేపడతా మన్నారు.ఫాస్టర్ దండు జయ రావు,బ్రదర్ రవికుమార్,ఫాస్టర్లు సంపత్‌కుమార్,షామ్యూల్,నికోదేము,వివిద గ్రామాల సేవకులు పాల్గొన్నారు.

ఇంటిపై పడిన పిడుగు

సీతారామపురం,అక్టోబర్16,ప్రభాతవార్తః సీతారామపురం మండలంలో ఆదివారం మద్యాహ్నం కురిసిన వర్షానికి స్తానిక రాజుగారికాలనీలోని నిర్మాణ తుదిదశలో వున్న టి.పెంచలయ్య నివాసంపై ఒక్కసారిగా పిడుగు పడింది.ఈసంఘటలో ఇంటిపై వున్న పిట్టగోడ దెబ్బతిని గోడలో చీలికలు ఏర్పడ్డాయి.ఒక్కసారిగా ఇంటిపై పిడుగు పడడంతో ఆకాలనీవాసులు భయాందోళనకు గురయ్యారు.అయితే ఆసమయంలో పిడుగుపాటుకు గురైన నివాసంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది

ప్రభుత్వం నిర్దేశించిన మెనూను అమలు చేయాలి

కోవూరు,అక్టోబం16 ప్రభాతవార్త : సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పక అమలు చేసేలా సంక్షేమాధికారులు తప్పక దృష్టి పెట్టాలని ఏఎస్‌డబ్ల్యూ మనోజ్ తెలిపారు. కోవూరులోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో ఆదివారం మధ్యాహ్నం విద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వసతి గృహంలో సంక్షేమాధికారులు విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా ప్రతిరోజూ ప్రభుత్వం ఏ మెనూను ప్రకటించిందో దానిని సక్రమంగా అమలు చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలో రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమాధికారి వెంకట్రావు, తదితరులు ఉన్నారు.

ఉచిత సంతానోత్పత్తి వైద్యశిబిరం

సైదాపురం అక్టోబర్ 16 ప్రభాతవార్త మండలకేంద్రమైన సైదాపురంలోని పంచాయితీ కార్యాలయంలో ఏఆర్‌సి అంతర్జాతీయ సంతానోత్పత్తి కేంద్రం ఆధ్వర్యంలో పిల్లలు లేని దంపతులకు ఆదివారం ఉచిత సంతానోత్పత్తి వైద్యశిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యులు మహాలక్ష్మీశరవణన్,దివ్యశ్రీ.బి ,లు పిల్లలు లేని దంపతులకు సుమారు 61 మందికి ప్రత్యేకంగా పలు పరిక్షలు నిర్వహించి సూచనలు సలహాలు అందించారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎందోటి శారదమ్మ,ఉపసర్పంచ్ బొలిగర్ల శివకుమార్, రమేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామికి పల్లకి సేవను నిర్వహించిన ' పోలంరెడ్డి'

కొడవలూరు అక్టోబర్ 16 ప్రభాతవార్త : మా కుమారుడు పోలంరెడ్డి దినేష్‌రెడ్డికి తెలుగుదేశం పార్టీ కోవూరు నియోజకవర్గం ఇన్‌చార్జీగా నియమించిన సందర్భంలో మా తండ్రి కోరిక మేరకు శ్రీశ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి పల్లకి సేవను చేసామని కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి తెలిపారు. కొడవలూరు మండలంలోని నార్తురాజుపాలెం గ్రామంలో ఉన్న శ్రీశ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి పల్లకి సేవను శనివారం రాత్రి పోలంరెడ్డి శ్రీనివాలసులురెడ్డి వారి కుటుంబ సభ్యులతో నిర్వహించారు. ఈ పల్లకి సేవను భాజా భజంత్రీలతో, మేళతాళాలతో, బాణాసంచారాలతో, పురోహితుల అధ్యర్యంలో వేదమంత్రాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలంరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి మా కుటుంబ కులధైవం అన్నారు. స్వామి వారికి పల్లకి సేవ చేయడం మాకు, మా కుటుంబ సభ్యులకు పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గం ప్రజలు అయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. కోవూరు నియోజకవర్గంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా, పోలంరెడ్డి దినేష్‌రెడ్డి సిద్దంగా ఉన్నారు అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలంరెడి ్డవెంకురెడ్డి, పోలంరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, పోలంరెడ్డి వెంకటరామిరెడ్డి, పోలంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి, కరకటి మల్లికార్జున్, నాశం ప్రసాద్, గరికపాటి రాజేంద్ర, మాగుంట సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు సేవ చేయడమే ఎంతో ఆనందం

కావలి, అక్టోబరు 16 ప్రభాతవార్త: నిరుపేదలకు సేవ చేయడంలో, ఆదుకోవడంలో ఎంతో తృప్తి, ఆనందం వుంటుందని కావలి వాసవీ వనితా లెజండ్స్ క్లబ్ అధ్యక్షురాలు అనుమాలశెట్టి కామాక్షి తెలిపారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి కాశీ జన్మదినాన్ని పురస్కరించుకొని కావలి పట్టణ శివరామసుబ్బయ్య కాలనీలో అధ్యక్షురాలు అనుమాలశెట్టి కామాక్షి ఆధ్వర్యంలో ఆదివారం పేదలకు బట్టలు, స్నాక్స్, భోజనం అందజేశారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తమ క్లబ్ గవర్నర్ సూచనల మేరకు ఈ సేవా కార్యక్రమాల్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఆర్యవైశ్య మహిళలు వంటింటికే పరిమితం కాకుండా తరచుగా సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకతను చాటిచెబుతున్నామన్నారు. తాను అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ప్రతిభ కలిగిన వైశ్య విద్యార్థుల్ని సత్కరించి ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ క్లబ్ ఉపాధ్యక్షురాలు పెండ్యాల జ్వాలాకుమారి, జాయింట్ కార్యదర్శులు అమరా కామాక్షి, మట్టా పార్వతి, నేరెళ్ల రమాదేవి, నేరెళ్ల సుధారాణి, పెట్టుగాని సుధారాణి, పానుగంటి నిరూప, వంశీ, లక్ష్మి, లలిత, పబ్బిశెట్టి సునీత, బొగ్గవరపు సావిత్రి, యిలింద్ర సరళ, తదితర మహిళలు పాల్గొన్నారు. శివరామసుబ్బయ్య కాలనీపేదల ప్రశంసలు అందుకున్నారు.

సెర్ప్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి..

నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 16 ప్రభాతవార్త సెర్ప్ ఉద్యోగుల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని సెర్ప్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు టి.ధనుంజయరెడ్డి, జిల్లా కార్యదర్శి శేషారెడ్డిలు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం నెల్లూరులోని డిఆర్ ఉత్తమ హోటల్‌లో జరిగిన ఏపీ సెర్ప్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 22 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న సెర్ప్ ఉద్యోగులను క్రమబద్ధీ కరించాలన్నారు. ప్రభుత్వ నిబందనల మేరకే సెర్ప్ ఉద్యోగులు ఎంపిక అయ్యారన్న వారు ఈ నేపథ్యంలో వారిని ఇకనైనా క్రమబద్ధీకరించాలన్నారు. అలాగే సెర్ప్ ఉద్యోగులకు పెండింగ్‌లో వున్న 23 శాతం పీఆర్‌సీ, 27 శాతం మధ్యంతరభృతి ఇవ్వాలన్న ధనుంజయరెడ్డి-శేషారెడ్డిలు పదోన్నతులకు సంబంధించి సానుకూలంగా స్పందించాలన్నారు. నవరత్నాలు కార్యక్రమంలో భాగమైన వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఆసరా, జగనన్నతోడు, పేదలందరికీ ఇళ్ళు పథకాలను అర్హులైన లబ్దిదారులకు చేరవేస్తున్న సెర్ప్ ఉద్యోగుల న్యాయమైన ఈ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని వారు ఈ సందర్భంగా కోరారు. కాగా ఈ సమావేశంలో సెర్ప్ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య, కోశాధికారి సరస్వతి, వెంకట్రావ్, శ్రీధర్, సుజీవన పాల్గొన్నారు.

రైతుల ఖాతాలలో నేడు రైతుభరోసా నగద జమ

నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 16 ప్రభాతవార్త డాక్టర్ వైఎస్ఆర్ రైతుభరోసా-పిఎం కిసాన్ పథకానికి సంబందించిన నాల్గవ సంవత్సరం రెండవవిడత నిధులు జిల్లాలోని అర్హత కలిగిన రైతుల ఖాతాలలో నేడు జమ కానున్నాయి. మొత్తం 2,10,468 మంది రైతుల వ్యక్తిగత ఖాతాలలో రూ. 88.34 కోట్ల రూపాయలు జమకానుంది. నియోజకవర్గాల వారీగా ఆత్మకూరు నియోజకవర్గంలో 36,548 మంది రైతులకు రూ. 1526.1 లక్షలు, కందుకూరులో 33,874 మంది రైతులకు రూ. 1416.2 లక్షలు, కావలిలో 20,165 మంది రైతులకు రూ. 853.6 లక్షలు, కోవూరులో 18,618 మంది రైతులకు రూ. 796.4 లక్షలు, నెల్లూరులో 5,472 మంది రైతులకు రూ. 230.4 లక్షలు, సర్వేపల్లిలో 30,016 మంది రైతులకు రూ. 1260.8 లక్షలు, ఉదయగిరిలో 47,603 మంది రైతులకు రూ. 1980.8 లక్షలు, వెంకటగిరి నియోజకవర్గంలో 18,172 మంది రైతులకు రూ. 77.6 లక్షలు చొప్పున జమ కానుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి నంద్యాలజిల్లాలోని ఆళ్ళగడ్డలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనుండగా జిల్లాకు సంబంధించి నెల్లూరులోని వ్యవసాయ పరిశోధనాస్థానంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.

ఈకేవైసీ నమోదు వలన రైతులకు అనేక ఉపయోగాలు

కోవూరు,అక్టోబం16 ప్రభాతవార్త : వ్యవసాయ సాగు చేసే రైతులు తమ పంటలకు సంబంధించి రైతు భఱోసా కేంద్రాల్లో ఈకేవైసీ చేసుకోవడం వలన వారికి అనేక ఉపయోగాలు ఉన్నాయని జిల్లా పరిషత్ సీఈవో బి. చిరంజీవి తెలిపారు. కోవూరు మండలం చెర్లోపాలెం, ఇనమడుగు రైతుభరోసా కేంద్రాల్లో ఆది వారం జరుగుతున్న రైతుల ఈకేవైసీ నమోదు కార్యక్రమాన్ని ఎంపీడీవో శ్రీహరితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే రైతు భరోసా రావాలన్నా, ప్రకృతి వైపరీత్యాల వల న పంట నష్టం జరిగినా ఈకేవైసీ వలన వారికి నష్ట పరిహారం వచ్చే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి రైతు తమ పంటలను ఈకేవైసీలో తప్పక నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతు భరోసా కేంద్రాల్లో కియోస్క్ విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శ్వేతలేఖ, రైతులు ఉన్నారు.

దారపనేని నరేంద్ర అరెస్ట్ దుర్మార్గం

కావలి, అక్టోబరు 16 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రని అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గం,అప్రజాస్వామికమని తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి తెలిపారు. గుంటూరు అరండల్‌పేటలోని నరేంద్ర నివాసానికి వెళ్లి ఆమె పరామర్శించారు. సిఐడి అరెస్ట్ నుండి జరిగిన పరిణామాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. 41ఎ నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేయడం జగన్‌రెడ్డి ప్రభుత్వంలో సర్వసాధారణమైందన్నారు. థర్డ్ డిగ్రీ ప్రయోగించి పోలీస్ వ్యవస్థకు మచ్చ తెస్తున్నారన్నారు. కోర్టు ఎన్ని చివాట్లు పెట్టినా ఈ ప్రభుత్వానికి మార్పు రావడం లేదన్నారు. వైసిపి ప్రభుత్వ అరాచక పాలనను ప్రజలు గమనిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికలలో ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధిచెబుతారని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు నక్కా ఆనంద్‌బాబు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, కావలి నియోజకవర్గ టిడిపి లీగల్ సెల్ ఇన్‌చార్జ్ గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి పాల్గొన్నారు.

విజ్ఞాన సముపార్జనకు గ్రంధాలయాలు దోహదం

ఉలవపాడు, అక్టోబరు 16, ప్రభాతవార్త మండల కేంద్రమైన ఉలవపాడు గ్రంధాలయంలో ఆదివారం చదవ డం- మాకిష్టం కార్యక్రమం జరిగింది. గ్రంధపాలకుడు కోటేశ్వరరావు విద్యార్ధులకు నీతి కథలు బోధించి, ఇం గ్లీష్ గ్రామర్ పుస్తకాలు చదివించారు. ఈ సందర్భంగ గ్రంధపాలకుడు మాట్లాడుతూ విద్యార్ధులు గ్రంధాలయ పఠనాన్ని అలవర్చుకోవాలని చెప్పారు. గ్రంధాలయానికి వచ్చి పుస్తకాలు చదవడం వలన కొత్త కొత్త విషయాలు తెలుసుకోవడంతో పాటు విజ్ఞానం మెరుగుపడుతుందని అన్నారు.

బాల్య వివాహాల రహిత భారతదేశంకు కృషిచేయాలి

ఉలవపాడు, అక్టోబరు 16, ప్రభాతవార్త భారతదేశాన్ని బాల్య వివాహాల రహిత దేశంగా ఏర్పాటు చేయడానికి కృషిచేయాలని సూపర్‌వైజర్ కామేశ్వరి అన్నారు. ఉలవపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఉలవపాడు మండలం ఉలవపాడు-1 అంగన్‌వాడీ కేంద్రంలో, బాలికలు హాస్టల్ నందు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రామేశ్వరి మాట్లాడుతూ అక్టోబరు 16ను బాల్య వివాహా రహిత భారతదేశంగా గుర్తించినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ బాల్యవివాహాలు చేయడం ద్వారా జరిగే అనర్ధాల గురించి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు హైమా, సుస్మిత, వెంకటరమణమ్మ, శ్రీదేవి, సుస్తాన్‌బి, తిరుపతమ్మ, గీత, ప్రవీణలు పాల్గొన్నారు.ఖ

బాల్యావివాహాలను అరికట్టాలి

బిట్రగుంట, అక్టోబర్16, ప్రభాతవార్త: సమాజంలో బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతి వక్కరు సహకరించాలని కోరుతూ మండలంలోని విశ్వనాదరావుపేట పంచాయతీలో రామస్వామిపాళెం అంగన్‌వాడీ కేంద్రంలో ఆదివారం అవగాహనా ర్యాలి బాల్యవిహాలకు సహకరించకూడదని ప్రతిజ్ఞ చేశారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్ధాలను ఈసందర్భంగా అంగన్‌వాడి కార్యకర్తలు నిర్మల, లక్ష్మి, జాన్సీ వివరించారు. యువతీ, యువకులు ప్రభుత్వం నిర్దేశించిన వయస్సులోనే వివాహాలు జరిపించాలని, బాల్యవివాహాలు జరిపించినా ప్రోత్సహించినా చట్టరీత్యా నేరమని వారు తెలిపారు.

18న మండల సర్వసభ్యసమావేశం

సీతారామపురం, అక్టోబర్16, ప్రభాతవార్త: స్తానిక ఎం.పి.డి.ఒ కార్యాలయంలో ఈనెల 18వతేది మంగళవారం సాయంత్రం 3గంటలకి మండలాధ్యక్షురాలు చింతంరెడ్డిపద్మావతి ఆద్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించబడుతుందని ఎం.పి.డి.ఒ హైజాక్ ప్రవీణ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశాడు. ఈసమావేశంలో విద్య, వైద్యం, త్రాగునీరు, ఉపాదిహామీ పదకం, వ్యవసాయం తదితర అంశాలపైచర్చ జరుగుతుందన్నారు. కావున మండలంలోని ప్రజాప్రతినిధులు, అన్నిశాఖల అదికారులు విదిగా పాల్గొనాలని ఆయన కోరారు.

జమ్మలపాళెంలో పోలేరమ్మ పొంగళ్ళు

జలదంకి, అక్టోబర్16, ప్రభాతవార్త: జలదంకి మండలం జమ్మలపాళెంలో ఆదివారం గ్రామదేవత పోలేరమ్మపొంగళ్ళు నిర్వహించారు. స్తానిక చెరువుకట్ట ఒడ్డున వేంచేసివున్న అమ్మవారి గుడివద్ద సాంప్రదాయబద్ధంగా గ్రామస్తులు పూజలుచేసి మొక్కలు తీర్చుకున్నారు. కాయ, కర్పూరం సమర్పించా రు. మద్యాహ్నంవేళ భక్తులు ఊరేగింపుగా కట్టవద్దకు చేరుకొని నైవేద్యాలు సమర్పించారు. అమ్మవారిని దర్శించుకొని తల్లి కృపకు పాత్రులైనారు. తీర్ధప్రసాదాలు స్వీకరించారు.

ఒటర్ల జాబితాపై సమగ్ర కసరత్తుచేయండి

జలదంకి, అక్టోబర్16, ప్రభాతవార్త: మండలంలోని తెలుగుదేశం పార్టీ నేతలు ఆయా గ్రామాల ఓటర్ల జాబితాపై సమగ్రంగా అవగాహన కలిగివుండి తగు విధంగా సన్నద్ధత కావాలని మండల పార్టీ అధ్యక్షుడు పులిగుంట మధురెడ్డి పిలుపునిచ్చాడు. ఆదివారం స్తానిక పార్టీ కార్యాలయంలో మండల నాయకగణం కార్యకర్తల తోసమావేశం నిర్వహించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఉదయగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు బొల్లినేని. రామారావు మొన్న జలదంకిలో జరిగిన క్లస్టర్ సమావేశంలో ఆదేసించిన అంశాలపై చర్చించి అందరికి దిశ నిర్దేశంచేశారు. మృతిచెందినవారి వివరాలు, నూతన ఒటర్లు ఒయట ఉన్నవారి వివరాలు అన్నింటిపై అవగాహన కల్పించారు. నిర్దేసించిన కాలవ్యవధిలో పూర్తిచేసి అందజేయాలని మధురెడ్డి వివరిం చారు. కార్యక్రమంలో సీనియర్‌నేత వంటేరు. జయచంద్రారెడ్డి, మండల ప్రధానకార్యదర్శి మందపల్లి మాల్యాద్రి, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు పూనూరు. భాస్కర్‌రెడ్డి, చామదల వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న క్యాండిల్ ర్యాలీ

కోవూరు, **అక్టోబర్16, ప్రభాతవార్త:** : బాల్య వివాహాలు అరికట్టాలని కోరుతూ సుప్రీంకోర్టు సూచనలు మేరకు కోవూరులోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఆదివారం విద్యార్థినులు క్యాండిల్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు సేవ్ ది చిల్డ్రన్-సేవ్‌ది నేషన్ అంటూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో సీనియర్ సివిల్ జడ్జి వైజే పద్మశ్రీ, జూనియర్ సివిల్ జడ్జి కాచ్చాయని, ఏఎస్‌డబ్ల్యూ మనోజ్, సంక్షేమాధికారులు పద్మ, సుప్రజ మేరీ ,సునిత, వెంకట్రావు తదితరులు ఉన్నారు.

బాల్య వివాహాలపై తల్లిదండ్రుల్లో అవగాహన పెరగాలి

కోవూరు, **అక్టోబర్16, ప్రభాతవార్త** : బాల్య వివాహ రహిత దేశం కావాలంటే తల్లిదండ్రులు దీనిపై పూర్తి స్థాయిలో అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని గ్రామ సర్పంచ్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో ఆదివారం బాల్య వివాహాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే బాలికకు వివాహం చేయడం వలన అరోగ్య పరమైన సమస్యలు ఉత్పన్నం అవుతాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పెళ్లీడు వయస్సు వచ్చే వరకు ఆగి తర్వాతనే వివాహం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పి. వేణు, మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీకర్‌రెడ్డి, నేతలు సనత్‌కుమార్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, కోటయ్య, మోహన్, మాబాషా, అంగన్‌వాడీ టీచర్ సుజాత, ఆయాలు తదితరులు ఉన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

కోవూరు, అక్టోబర్16, ప్రభాతవార్త: : కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తిరుమూరు అశోక్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అశోక్‌రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం శాంతినగర్‌లోని వృద్ధుల ఆశ్రమంలో మెగా అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం కోవూరులోని ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యులు నాగరాజు మాట్లాడుతూ పోతిరెడ్డిపాలెం గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందేందుకు అప్పట్లో అశోక్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. రానున్న రోజుల్లో ఆయన ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు రవీంద్రరెడ్డి, టీడీపీ నేతలు నాటకరాణి వెంకట్, జహంగీర్, శివప్రసాద్ ఆచారి, ఆదిశేషారెడ్డి, తదితరులు ఉన్నారు.,

ముంచుకొస్తున్న " సిత్రాంగ్ " తుఫాన్

బుచ్చి అక్టోబర్ 16 ప్రభాతవార్త బంగా ళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని ఈనెల 20 వతేది వాయుగుండంగా మారి ఆంధ్రప్రదేశ్‌లో తురందాటే అవ కాశం ఉందని ప్రచార మాధ్యమాలలో చూసిన బుచ్చిరెడ్డిపాళెం చెన్నూరురోడ్డు ప్రాంత ప్రజలు హడలి పోతున్నా రు. వి స్తరణపేరుతో డ్రైనేజిలన్ని పగలగొట్టి వున్నారు. బాత్‌రూంనీళ్లు, లెట్రిన్ నీళ్ళు అన్ని ఇండ్ల ముందు రోడ్డుపైకి వస్తున్నా యి. ఈ సమయంలో తుఫాన్ కూడా వస్తే బుచ్చి చెన్నూరురోడ్డులో మురుగు నీరు ఏలా వెళ్లాలని ప్రజలు హడలిపోతున్నారు. ఈ సమస్యకు పరిష్కారం ఎప్పుడు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ పని వర్షాకాలం కాకుండా ఎండకాలం పెట్టుకొని వుంటే బాగుండేది కదా అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. తుఫాన్ సమయంలో రోడ్డుపైన నీరు నిలబడకుండా ప్రత్యామ్నయ మార్గాం చూడాలని చెన్నూరురోడ్డు ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. తుఫాన్ 20 వ తేది నుండి నాలుగురోజులు పాటు వుంటే పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంటుంది.

కావలి సిఐని సత్కరించిన మాజీ సర్పంచ్ రావులకొల్లు

కావలి, అక్టోబరు 16 ప్రభాతవార్త కావలి వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కొండవీటి శ్రీనివాసరావును మద్దూరుపాడు మాజీ సర్పంచ్ రావులకొల్లు బాలకృష్ణ సత్కరించారు. ఆదివారం కావలి వన్‌టౌన్ సిఐ కార్యాలయానికి వెళ్లి శ్రీనివాసరావును దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

జగన్‌రెడ్డి దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడాలి !

కావలి, అక్టోబరు 16 ప్రభాతవార్త ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి దుర్మార్గపు పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పిలుపునిచ్చారు. కావలి రూరల్ మండలం రుద్రకోట పంచాయతీలో ఆదివారం జగనన్న బాదుడే...బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. భారీ బాణాసంచా శబ్దాల మధ్య దుశ్శాలువాలు, పూలమాలలతో గ్రామస్తులు మాలేపాటిని సత్కరించి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ప్రజల నుద్దేశించి మాలేపాటి మాట్లాడారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మూడున్నర సంవత్సరాలు లెక్కలేనన్ని దుర్మార్గాలు చేశారన్నారు. దళారుల చేతుల్లో రైతులు నిలువ దోపిడీకి గురై జీవన్మరణ సమస్యలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రమాదాలకు నిలయాలుగా రోడ్లు గుంతలమ యమై నాయన్నారు. గంపెడు మట్టి పోసిన పాపాన ఈ ప్రభుత్వం పోలేదన్నారు. తెలుగుదేశం పాలనలోనే పంచాయతీ రోడ్లు, కాలువలు, ఎల్ఇడి లైట్లతో అభివృద్ధి జరిగిందన్నారు. ఈ జగన్‌రెడ్డి పాలనలో ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. ప్రజలు కష్టాల్లో కూరుకుపోయారన్నారు. ప్రజల నెత్తి మీద బాదుడు తప్ప ఈ ప్రభుత్వం అభివృద్ధి చేసిందేమి లేదన్నారు. రుద్రకోట చెరువులో అక్రమంగా గ్రావెల్ తరలించి సొమ్ము చేసుకోవడం తప్ప వైసిపి నేతలు ఇక్కడ అభివృద్ధి చేసిన పాపానపోలేదన్నారు. రుద్రకోట గ్రామంలో అక్రమంగా గ్రావెల్ తరలిస్తుంటే ప్రజలే అడ్డుకున్న విషయాన్ని మాలేపాటి గుర్తు చేశారు. అభివృద్ధి చేయకపోయినా ప్రశ్నిస్తే దాడులు, తప్పుడు కేసులతోనే ఈ నాయకులు పరిపాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్ళలో నడిపిన ఏకైక వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని తెలిపారు. తెలుగుదేశం పార్టీపై విమర్శలు చేసే ముందు ఆలోచించి మాట్లాడాలని ఆయన హెచ్చరికలు చేశారు. కావలి నియోజకవర్గంలో వైసిపి నేతలు చేస్తున్న అకృత్యాలు ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికలలో వైసిపి ప్రభుత్వాన్ని ఇంటి బాట పట్టించాలని ఆయన తెలిపారు. ప్రజలందరూ ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ ప్రభుత్వంలో రకరకాల టాక్సులతో ప్రజలపై విపరీతమైన బాదుడుతో తల్లడిల్లుతున్నారన్నారు. ఈ ప్రజాకంటక పాలనను తుది ముట్టించాలన్నారు. రుద్రకోటలో గ్రామస్తులు పెద్దఎత్తున తరలి రావడం ఎంతో సంతోషంగా వుందన్నారు. అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రిగా గద్దెనెక్కాలని మాలేపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు షేక్ కరీముల్లా పాల్గొని వైసిపి ప్రభుత్వ పాలనపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, రూరల్ ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, మాజీ ఎంపిటిసి తుళ్ళూరు మల్లికార్జున, నాయకులు దాసరి శ్రీనివాసులు, తుళ్ళూరు సుధాకర్, పేరం రవిబాబు, నారుబోయిన దాసు, పి. హనీఫ్, వాణిజ్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి తటవర్తి వాసు, మంచాల ప్రసాద్, ఓబుల్‌రెడ్డి, జరుగుమల్లి జయ, పులుసు లక్ష్మయ్య, వెంకారెడ్డి, రావూరు రమణయ్య, డేగా హరిబాబు, ఉప్పాల వెంకయ్య, వాయిల శ్రీనుబాబు, తాతా హరిబాబుతో పాటు రూరల్ మండలంలోని అన్ని పంచాయతీల టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి పాల్గొన్నారు.

ఆటోబోల్తా పలువురికి గాయాలు

కొండాపురం, అక్టోబర్16, ప్రభాతవార్త: కొండాపురం మండలం సత్యవోలు అగ్రహారం సమీపాన ఆటో బోల్తాపడి పలువురికి గాయాలైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన మేరకు వివరాలు ఇలావున్నాయి. పార్లపల్లి గ్రామం నుంచి ఆటోలు పలువురు మహళలు సత్యవోలు గ్రామానికి వెళుతు న్నారు. అగ్రహారంమలుపువద్ద కావలినుండి బస్సు రావడంతో ఆటో ప్రక్కకు తీయడంవల్ల మార్జిన్‌జారి బోల్తా పడింది. ఈఘటనలో నలుగురు మహిళలకు గాయలైనట్లు ఎస్. ఐఖాజావళి తెలిపారు. బస్సులో వస్తున్న కానిస్టేబుల్ శ్రీహరి అటో బోల్తాపడడం గమ నించి హుటా, హుటిన ఆటోలోని ప్రయాణీకులను రక్షించారు. సమాచారం తెలుసుకున్న ఎస్. ఐ సంఘటనా స్తలానిక చేరుకొని గాయపడ్డ మహిళలకు ధైర్యం చెప్పి వారివద్ద డబ్బులు లేకపోతే ఆయన స్వంత నిదులు వారికిచ్చి చికిత్సకై కావలి ఏరియా వైద్యశాలకు తరిలించారు. కోర్టు కానిస్టేబుల్ శ్రీహరి చొరవచూపి వారిని కాపాడినందుకు ఆయనరు పలువురు అభినందించారు. కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

అగ్నికుల క్షత్రియుల సమస్యలపై అధ్యయనం

నెల్లూరుటౌన్, అక్టోబరు 16 ప్రభాతవార్త నెల్లూరు, తిరుపతిజిల్లాలో అగ్నికులక్షత్రియులు, వన్యకులక్షత్రియుల సమ స్యలపై అధ్యయనం, జనాభసేకరణ, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టినట్లు నెల్లూరుజిల్లా అగ్నికుల క్షత్రియ సంఘం అధ్యక్షులు చెమ్ముండి రాము పేర్కొన్నారు. ఆదివారం ఉదయం నెల్లూరు కోమటివీధిలోని కృష్ణమందిరంలో నిర్వహించిన అగ్నికులక్షత్రియ, వన్యకులక్షత్రియుల ఆద్మీయ సమావేశానికి రాము అధ్యక్షత వహించారు. గత 35సంవత్సరాలుగా అగ్నికులక్షత్రియు సంఘం ఆద్వర్యంలో ఉమ్మడి నెల్లూరుజిల్లాలో అగ్నికులక్షత్రియుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరువత్తూరు శివశంకర్ మాట్లాడుతూ నెల్లూరునగరంలో నవాబుపేట, మూలపేటలోని శ్రీకృష్ణధర్మరాజస్వామి దేవస్థాన ఆస్తులను కాపాడాలని డిమాండ్ చేశారు. నవాబుపేటలోని ధర్మరాజస్వామి దేవస్థానానికి ట్రస్ట్‌బోర్డు ఏర్పాటు చేసి ఆదేవస్థానంపై అనధికారికంగా పెత్తనం చేస్తున్న దేవస్థాన స్థలాలు అక్రమణదారులన ప్రోత్సహిస్తున్న వ్యక్తులను కట్టడి చేసి దేవస్థాన ఆస్తులు కాపాడాలని కోరారు. ఈకార్యక్రమంలో నెల్లూరు జిల్లా అగ్నికులక్షత్రియ సంఘం ఉపాధ్యక్షులు వేలూరు పెంచెల నరసింహం, నాగార్జున, ప్రధాన కార్యదర్శి కంటి జ్ఞానేంద్ర, సహాయ కార్యదర్శులు ఉదయగిరి మురళీకృష్ణ, గండవరం చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు ఉదయగిరి శ్రీధర్, సెంథిల్‌కుమార్, బుచ్చిరెడ్డిపాళెంశాఖ ప్రతినిధి దండురాము పూజారి మునిశ్రావణ్‌కుమార్, అనీల్‌కుమార్ దితరులు పాల్గొన్నారు.

23న యాదవ భవన ప్రారంభోత్సవానికి తరలిరండి

నెల్లూరుటౌన్, అక్టోబరు 16 ప్రభాతవార్త జిల్లాలో మొట్టమొదటి సారిగా యాదవ భనము నిర్మించుకోవడం జరిగినది. ఈయాదవ భవనము నెల్లూరు నగరంలోని పొదలకూరు రోడ్డు కొత్తూరు నందు నిర్మించుకోవడం జరిగిందన్నారు. 23వ తేది ఆదివారం ఉదయం 10గంటలకు ప్రారంభోత్సవం ఉంటుందని యాదవ ఎంప్లాయిస్ సొసైటీ పొందర్ జి. శ్రీనివాసులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె. మల్లిఖార్జునరావు అన్నారు. యాదవ పేద విద్యార్ధుల వసతి కోసం ఈభవనము ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొదటి సారిగా ఏర్పాటైన యాదవభవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లాలోని యాదవలందరూ పాల్గొని జయప్రదం చేసి యాదవుల సత్తాచాటి చెప్పాలన్నారు. యాదవుల ఐక్యతను చాటాలని కోరారు. రూ. 80లక్షల విలువగల ఆసిన విరాళంగా ఇచ్చిన డాక్టర్ అనీల్‌కుమార్‌యాదవ్ యాదవుల అభివృద్ధి కొరకు కోరిన వెంటనే తన స్వంత స్థలం 32 అంకణములు విరాళంగా ఇచ్చి, తన సొంత నిధులతో ఒక అంతస్తు భవనమును నిర్మించి యాదవజాతికి అంకితం ఇవ్వడం అభినందనీయమన్నారు. యాదవ ఎంప్లాయిస్ సొసైటీ వ్యవస్థాపకులు జి. శ్రీనివాసులు, అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, కె. మల్లిఖార్జున్, గోపాల్, వెంగయ్య, ప్రేమ్‌కుమార్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సంగం బ్యారేజిని పరిశీలించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

సంగం అక్టోబర్ 16 ప్రభాతవార్త సంగం బ్యారేజిని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులతో ఇన్‌ఫ్లో,అవుట్‌ఫ్లో గురించి వివరణ అడిగారు. ప్రస్తుతం సోమశిల జలాశయం నుండి 85 వేల క్యూసిక్కులు నీరు సంగం అనకట్టకు వస్తున్నట్లు బ్యారేజి జెఇ విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. బ్యారేజి వద్ద తుది దశలో ఉన్న వీరింగ్‌కోర్టుల పనులను వేగవంతం చేయాలని సూచించారు. బ్యారేజికి మొత్తం 85 వీరింగ్ కోర్టులు ఉండగా 18 వీరింగ్ కోర్టులు తుది దశలో ఉన్నాయని చెప్పారు.వారం రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పారు. గతంలో వరదల వల్ల వచ్చిన సమస్యలను ఎమ్మెల్యే ఆరా తీశారు. పెన్నా పరివాహా ప్రాంతాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండలన్నారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట బ్యారేజి అధికారులు వైసిపి నాయకులున్నారు.

విద్యార్థులకు నోటిబుక్స్ పంపిణి

బుచ్చి నవంబర్ 16 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని పల్లిపాలెం గ్రామంలోని ఎంపిపి పాఠశాల లో దివంగత ఏపిజె అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. సహారా ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డవలప్‌మెంట్ సొసైటీ ఆద్వర్యంలో 50 మంది బాలబాలికలకు నోటిబుక్స్, పెన్సిళ్లు,పలకలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎంఇఒ దీలిప్‌కుమార్,మల్లేశ్వరరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో సొసైటీ అద్యక్షులు యజ్దానిభాషా,రహంతుల్లా తదితరులున్నారు.ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతు ప్రముఖ శాస్త్రవేత్త ఏపిజె అబ్దుల్‌కలాం ని నేటి తరం వారు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. పేద విద్యార్థులకోసం సహారా ఎడు ్యకేషనల్ సొసైటీ వారు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.త ్లిదండ్రులు పిల్లల్ని చదువు పట్ల ప్రోత్సహించాలని సూచించారు. ఈకార ్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, ఉపాధ్యాయులు షామిన్,మల్లేశ్వరరెడ్డి,అవార్డు గ్రహిత గండికోట సుదీర్‌కుమార్ పాల్గొన్నారు.

కావలి నియోజకవర్గంలో టిడిపి జెండాని ఎగురవేస్తాం

కావలి రూరల్, అక్టోబరు 16 ప్రభాతవార్త అందరి సహాయ సహకారాలతో రాబోయే ఎన్నికలలో కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాని రెపరెపలాడించి కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాలపాటి సుబ్బానాయుడుని ఎమ్మెల్యేగా చేయడమే మన ముఖ్యకర్తవ్యమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కావలి నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరీముల్లా తెలిపారు. కావలి సీనియర్ ముస్లిం మైనార్టీ నాయకులు పఠాన్ రసూల్‌ఖాన్(పిఆర్‌కె)ను కావలిలోని ఆయన నివాసంలో షేక్ కరీముల్లా ఆదివారం కలిసి యోగక్షేమాలు తెలుసుకొని దుశ్శాలువాతో సత్కరించారు. అలాగే టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ క్యార్యదర్శి షేక్ మస్తాన్‌ను కూడా దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం షేక్ కరీముల్లాను కావలి నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పి.యం.హనీఫ్ దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా షేక్ కరీముల్లా మాట్లాడుతూ కావలి నియోజకవర్గ పరిశీలకులుగా నియమించిన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకి, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కి, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెంన్నాయుడుకు, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రకు, నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కావలి నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలతో మమేకమై వారందరిని కలుపుకొని టిడిపి విజయదుందుభి మోగిస్తుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రాబోవు ఎన్నికలలో టిడిపి విజయం సాధించాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఎంతో మంది టిడిపిలోకి చేరాలని అనుకుంటున్నారని వారందరిని పార్టీలోకి ఆహ్వానిస్తామన్నారు. పార్టీని బలోపేతం చేసి మాలేపాటి సుబ్బానాయుడుని ఎమ్మెల్యేగా చేసేందుకు అందరి సహకారంతో కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అబ్దుల్ హఫీజ్, మీరావలి, రఫి, నజీర్, తదితర మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

శ్రీధన్వంతరి జయంతి ఉత్సవాలను విజయవతం చేద్దాం

నెల్లూరుటౌన్,అక్టోబరు 16,ప్రభాతవార్త ఆయుర్వేద,అల్లోపతి వైద్యంలో నైపుణ్యులు శ్రీధన్వంతరి జయంతి ఉత్సవాలను సమిష్టి కృషితో విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్క నాయిబ్రాహ్మణ సభ్యులు,గ్రామీణ వైద్యవృత్తి సభ్యులు సమిష్టిగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందని నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు ఈదర శ్రీనివాసులు పిలుపునిచ్చారు.ఆదివారం నెల్లూరు నగరంలోని విజయమహాల్‌గేట్ సెంటర్‌లోని ఆపిల్స్ స్కాన్ కాన్ఫరెన్స్‌హాల్లో జరిగిన నాయిబ్రాహ్మణ సంఘం,జిల్లా గ్రామీణ వైద్యుల సంఘం సంయుక్త ఆద్వర ్యంలో జరిగిన సమావేశంలో శ్రీనివాసులు మాట్లాడుతూ నాయిబ్రాహ్మణులకు,గ్రామీణ వైద్యవృత్తిలో అవగాహన కల్పించిన ఆది వైద్యులు శ్రీధన్వంతరి అని ప్రశంసించారు.ఆయన జయంతి ఉత్సవాలు ఈనెల 23 వ తేది నుంచి ప్రారంభం అవుతాయని గ్రామీణ స్థాయి నుంచి మండల,నియోజవర్గ డివిజన్,జిల్లా స్థాయి వరకు జరుగుతాయని అన్నారు.అనంతరం నాయిబ్రాహ్మణుల జిల్లా,గ్రామీణ వైద్యుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కావలి గోవిందస్వామి,ఆర్గనైజింగ్ సెక్రటరీ కావలి ఏడుకొండలు,జిల్లా అధ్యక్షులు,ఉపాధ్యక్షులు డి.ఎం.రత్నకుమార్,కందుకూరు మస్తాన్‌బాబు మాట్లాడుతూ శ్రీధన్వంతరి గ్రామీణ ప్రాంత ప్రజలకు అందించిన వైద్యసేవల పట్ల ప్రశంసలు కురిపించారు.జిల్లాలోని నాయిబ్రాహ్మణ కళాకారులకు గ్రామీణ వైద్యులకు ఆపద సమయాల్లో తాము ఆదుకునేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఈసంధర్భంగా వారు హామి ఇచ్చారు.ఈకార్యక్రమంలో సీనియర్ గ్రామీణ వైద్యులు కందుకూరు చంద్రశేఖర్,వినుకొండ అనిల్ కుమార్,అల్లూరు శ్రీహరి,జొన్నవాడ సతీష్,కన్యధారి మురళీకృష్ణ,వినుకొండ విజయభాస్కర్,తోలకపూడి శివప్రసాద్,ఏడిచెర్ల రమేష్,వావి కిసాన్‌నగర్ రాజశేఖర్,సురేష్‌బాబు,పెద్ద సంఖ్యలో ఆయా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

దువ్వూరులో వైభవంగా గంధమహోత్సవం

సంగం అక్టోబర్ 16 ప్రభాతవార్త సంగం మండల దువ్వూరు గ్రామంలోని ఆస్తానా ఏనూరియ ఆస్తానలో ఆల్‌హాజ్ షేక్‌భాషాసాహెబ్ ఆద్వర్యంలో గంధ మహోత్సవం వైభవంగా జరిగింది.జమ్మేమిలాదున్‌నబీ,ప్రవక్త మొహ్మమద్ సాల్లల్లాహు అలైలావసల్లం జన్మదినాన్ని పురస్కరించుకొని ఈగందమహోత్సవం వేడుకగా నిర్వహించారు. మతపెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని ఆస్తాన ఏ నూరియాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం గ్రామంలో మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. భక్తులకు గంధం పంచిపెట్టారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

అక్రమంగా అరెస్టు చేసిన తమ నేతలను తక్షణం విడుదల చేయాలి

నెల్లూరు,అక్టోబరు16 ప్రభాతవార్త-విద్య అన్నీ అనుమతులు తీసుకుని విశాఖపట్నంలో శాంతి యుతంగా నిర ్వహిస్తున్న ర్యాలీని పోలీసులు అడ్డుకోవటం దారుణమని, అక్రమంగా అరెస్టు చేసిన తమ పార్టీ నాయకులను తక్షణం విడుదల చేయ్యాలని జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గునుగుల కిషోర్ డిమాండ్‌చేశారు. ఆదివారం నగరంలోని స్థానిక జనసేన జిల్లా ప్రధానకార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికార వైకాపా పార్టీ విశాఖపట్నంలో ఇటీవల నిర్వహించిన మూడు రాజధానుల గర్జన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే తమ పై బురదల చల్లే ప్రయత ్నం చేస్తున్నారని ఆరోపించారు. తమ అధినేత పవన్‌కళ్యాణ్ చేపట్టిన విశాఖర్యాలీకి ప్రజల్లో వచ్చిన భారీ స్పందనను చూసి వైకాపాకు భయం మొదలైందన్నారు. అన్నీ అనుమతులు తీసుకుని శాంతి యుతంగా ర్యాలీ చేస్తుంటే పోలీసులు తమ నాయకులను అరెస్టు చేయటం రాష్ట్రంలో సాగుతున్న ఆరాయక పాలనకు ప్రత్యక్ష నిదర్శనమని దీనిని తమ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సామాన్యులకు అండగా గతంలో మూడు సార్లు తమ అధినేత జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారని, అప్పుడు రాని ఇబ్బందులు ప్రస్తుతం విశాఖలో నిర్వహిస్తుంటే ఎందుకు వస్తున్నాయో తెలియజేయ్యాలని డిమాండ్‌చేశారు. రాజధానుల అంశాలను మాట్లాడేందుకు పవన్ విశాఖకు రాలేదని,ఎంతో సమయమనం పాటిస్తున్న తమ ఓర్పును అధికార వైకాపా పరీక్షిస్తుందని ఇది రాష్ట్రానికి మంచిది కాదన్నారు. సామాన్యులకు న్యాయం జరిగే వరకు తమ అదినేత విశాఖను వీడడని అంసరమైతే ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోణళను సైతం చేపతామని హెచ్చరించారు. వైకాపా నాయకులపై జనసేన నాయకులు, కార్యకర్తలు దాడి చేశారంటూ గతంలో చేసిన కోడికత్తి ఆరోపణలు ప్రభుత్వం చేయటం విడ్డూరంగా ఉందని, అదికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అయినా కోడికత్తి కేసు ఏమయిందో ఎవ్వరికి తెలియదని ఏద్దేవా చేశారు. ఇప్పటికైనా వైకాపా బుద్ధి తెచ్చుకుని తమ నాయకులను బేషరుతగా విడుదల చేయ్యాలని లేకుంటే ఆందోళణలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి షేక్ ఆలియా, పూసల మల్లేశ్వరరావు, నాయకులు వరకుమార్, హేమచంద్ర, అలేఖ్ తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్యూలనే ప్రభుత్వ ధ్యేయం

నెల్లూరురూరల్, అక్టోబరు16 ప్రభాతవార్త రాష్ట్రంలో పేదరిక నిర్యూలనే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు రూరల్ పరిధిలో రెండవ విడత గడపగడపకూ - మనప్రభుత్వం కార్యక్రమం 22వడివిజన్‌లోని ఆదివారం స్నేహ నగర్ నుండి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూరల్ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. రూరల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని హామి ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానిక పమస్యలు పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. కార్పోరేటర్ మూలే విజయభాస్కర్‌రెడ్డి తదితర అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాణికోటికి ఆహారమే ఆధారం

నెల్లూరురూరల్, అక్టోబరు16 ప్రభాతవార్త ప్రాణికోటికి ఆహారమే ఆధారమని పియంపి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ తెలిపారు. ఆదివారం బుజబుజనెల్లూరు పియంపి అసోసియేషన్ కార్యాలయంలో ప్రపంచ ఆహార దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, లక్షలాది మంది ఆహారం కోసం ఇబ్బంది పడుతున్నారన్నారు. శుభకార్యాల సందర్భంగా మిగిలిన ఆహారాన్ని పేదలకు పంచాలని సూచించారు. ఈకార్యక్రమంలో పియంపి గౌరవాద్యక్షులు అనుమల జయప్రకాష్, రూడ్స్ సేవాసంస్థ చైర్మెన్ రసూల్, పియిపి నాయకులు డాక్టర్ సత్తార్, శేషయ్య, శ్రీనివాసులు, వీరయ్య, సింహాద్రి, గౌస్, మధుసూధన్, భరత్, రవి తదితరులు పాల్గొన్నారు.

వికేంద్రీకరణ పేరుతో మూడు ప్రాంతాల్లో వైసీపీ చిచ్చు

కోవూరు,అక్టోబం16 ప్రభాతవార్త : ఒక రాజధాని నిర్మించేందుకే డబ్బులు చాలవని చెప్పే ముఖ్యమంత్రి వికేంద్రీకరణ పేరుతో మూడు ప్రాంతాల్లో వర్గ వైషమ్యాలు చిచ్చు పెట్టే పరిస్థితి వైసీపీ ప్రభుత్వం చేపడుతుందని విమర్శించారు. కోవూరులోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అమరావతి రాజధాని నిర్మించేందుకు అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి అంగీకరించి ఇప్పుడు ముఖ్యమంత్రి కాగానే వికేంద్రీకరణ వైపు మొగ్గు చూపడం ఎంతవరకు సబబన్నారు. అమరావతిలో రాజధాని నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా 34 వేల ఎకరాలను పెద్ద మనస్సు చేసుకుని ఇచ్చారన్నారు. అటువంటి రైతులు అమరావతి రాజధాని కోసం పాదయాత్ర చేస్తుంటే ఈ ప్రభుత్వం అడుగడుగునా ఆటకాలు సృష్టిస్తోందన్నారు. వికేంద్రీకరణ పేరుతో కేవలం విశాఖపట్న, విజయవాడ, కర్నూలు ప్రాంతాలు అభివృద్ధి చేస్తే మిగతా ప్రాంతాల పరిస్థితి ఏమిటన్నారు. అమరావతి అయితే రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు రాజధానిగా అనుకూలంగా ఉంటుందన్నారు. అదే విశాఖపట్నంలో రాజధాని నిర్మిస్తే ఎప్పుడు సునామి వస్తుందో అనే భయంతో బతకాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. కేవలం వైసీపీ ప్రభుత్వంలోని మంత్రులు, పార్లమెంట్ సభ్యులు విశాఖపట్నంలో తమ ఇష్టారాజ్యంగా భూములు కొనుగోలు చేసి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కలలు కంటున్నారన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రాజధాని విషయంలో పునరాలోచించి అమరావతినే రాజధానిగా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు సీహెచ్ కృష్ణచైతన్య, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, ఎంపీటీసీ నేతలు నాగరాజు, టీడీపీ సభ్యులు బీలరివి, ఎం. సుధాకర్, నాటకరాణి వెంకట్, సూరిశెట్టి శ్రీనివాసులు, పి. శ్యామ్, టవికుమార్, గోవిందయ్య, సుధీర్ పి. మధుసూదన్‌రావు, శేఖర్, తదితరులు ఉన్నారు.

బాలుపల్లిలో పోలేరమ్మకు పొంగళ్ళు

మర్రిపాడు,అక్టోబర్16,ప్రభాతవార్త: బాలుపల్లిలో గ్రామ దేవత పోలేరమ్మకు భక్తులు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేధ్యం సమర్పించారు. మర్రిపాడు మండల కేంద్రం బాలుపల్లిలో వెలసియున్న గ్రామదేవత పోలేరమ్మకు గ్రామ ప్రజలు పొంగళ్ళు పెట్టారు. మేళతాళాలు, డప్పులు, మంగళవాయిధ్యాలతో గ్రామస్తులు ఊరేగింపుగా అమ్మవారి సన్నిధికి చేరుకొని పొంగళ్ళు పెట్టారు. అమ్మవారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అభివృద్ధికి గ్రామ ప్రజలు సహకరించి చుట్టుప్రక్కల ప్రజలకు తెలిసేలా పోలేరమ్మ పొంగళ్ళు అంగరంగ వైభవంగా జరిపించేలా చర్యలు తీసుకుంటామని గ్రామప్రజలు తెలిపారు.

సచివాలయ, వ్యవస్థను రద్దు చేయాలన్న " నారా చంద్రబాబు "

కొడవలూరు అక్టోబర్ 16 ప్రభాతవార్త: సచివాలయ వ్యవస్థ మరియు వాలంటీర్ల వ్యవస్థ రద్దు చేయాలన్న నారా చంద్రబాబు ఓ అనకొండ, విషపూరిత వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి అని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అదేశాలు మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పథకాలను అందజేయడమే లక్ష్యంగా కోవూరు నియోజకవర్గంలో చేపట్టిన " గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంను కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి కొడవలూరు మండలం, తలమంచి గ్రామ పంచాయితీ పరిధిలో ఆదివారం స్థానిక మండల నాయకులు, కార్యకర్తతో మరియు మండల అధికారులతో కలసి ప్రతి ఇంటింటకు వెళ్లి, వైఎస్ఆర్ కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వారి కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాలను, లబ్ధి వివరాల కరపత్రాలు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో నాలుగు పొదుపు గ్రూప్‌లకు గాను 4లక్షల రూపాయల చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మీడియాతో అయన మాట్లాడుతూ 24 సచివాలయాల పరిధిలో ఉన్న 21,218 గడపలు తిరిగాము అని తెలిపారు. మా కుటుంబం కూడా 1961 సంవత్సరం నుంచి రాజకీయంలో ఉన్నామని అన్నారు. మూడు సంవత్సరాల్లో సంక్షేమ పథకాల కొరకు 1లక్ష 75వేల కోట్లును ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఖర్చు చేయడం జరిగింది అని తెలిపారు. నారా చంద్రబాబు శిష్యుడు, అత్యంత దగ్గర కాలువ శ్రీనివాసులు, ఆయన జిల్లా పార్టీ సమావేశంలో టీడీపీ అధికారంలోకి వచ్చినపుడు, సచివాలయ వ్యవస్థ మరియు వాలంటీర్ల వ్యవస్థ రద్దు చేసి, తిరిగి జన్మభూమి కమిటీలను అమలు చేస్తామని ఆ సభలో ప్రసగించడం జరిగిందని వెల్లడించారు. కాలువ శ్రీనివాసులు చెప్పారు అంటే, కచ్చితంగా నారా చంద్రబాబు చెప్పే ఉంటారు అని అన్నారు. ప్రజలు కుట్రలు, కుతంత్రాలు కలిగిన చంద్రబాబు గురించి ఆలోచించి, జగన్మోహన్‌రెడ్డిని శాశ్వత ముఖ్యమంత్రిగా చేసుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో డీసిఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, ఎంపిపి గాలిజ్యోతి, సరోజనమ్మ, తహసీల్దారు రమాదేవి, ఎంపిడీఓ సుబ్రహ్మణ్యం, ఎస్సై సుబ్బారావు, ఇఒపిఆర్‌డి నాగరాజు, ఇరిగేషన్ ఎఇ పార్థసారధి, విధ్యుత్ శాఖ ఎఇ రాములు, హౌసింగ్ ఎఇ రమేష్ కుమార్, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎఇ. రమేష్, ఎంఇఒ వసంతకుమారి, ఐసిడిసిఎస్ ఎపిఎమ్ రుక్మిణి, ఎఒ లక్ష్మీ, ఆర్ఐ మల్లికార్జున్, తలమంచి విఆర్ఓ వాణి, కార్యదర్శి విజయ్‌కుమార్, గ్రామ సర్పంచ్ వేటగిరి భాస్కరరావు, మండల వైసిపి నాయకులు పిట్టు సూర్యనారాయణ, కంబాకం కృష్ణ, ఆత్మకూరు సతీష్, బైన నాగరాజు, వేగూరు సతీష్‌బాబు, కరిముల్ల, ఇసనాక సునీల్‌రెడ్డి, మల్లికారున్, తిరపతి, ప్రసన్న, గ్రామ వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతు ఇకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలి

సైదాపురం అక్టోబర్ 16 ప్రభాతవార్త పంట వేసిన ప్రతి రైతు ఇకెవైసి తప్ప నిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయశాఖాధికారిణి హైమావతి తెలిపారు. రైతులకు సంబంధించి ఇకె వైసి చివరి రోజు సందర్భంగా మం డ లంలోని 19 రైతు భరోసా కేంద్రాలలో రైతులకు ఇకెవైసి కార్యక్రమాన్ని నిర్వ హించారు.ఈ సందర్భంగా అగ్రికల్చర్ ఏఒ హైమావతి మాట్లాడుతు ఇకెవైసి చేయించుకోవడం వల్ల ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ద్వారా లబ్ది పొందవచ్చునని తెలిపారు.మండలంలో హార్టికల్చర్‌కి సంబందించి 8708 ఏకరాల పంటను ఈ క్రాప్ బుకింగ్ చేయడం జరిగిందని ఇప్పటి వరకు 85 శాతం రైతులకు ఇకెవైసి చేయించడం జరిగిందని ఆమె తెలిపారు.ఈకార్యక్రమంలో సైదాపురం సర్పంచ్ ఎందోటి శారదమ్మ, జి బివనం సర్పంచ్ రమాదేవి, ఉపసర్పంచ్ బొలిగర్ల శివకుమార్,రమేష్‌బాబు రైతులు పాల్గొన్నారు.

"అపుస్మా" కరస్పాండెంట్స్‌కు శిక్షణా తరగతులు

నెల్లూరు,అక్టోబర్16 ప్రభాతవార్త-విద్య నెల్లూరుజిల్లా అపుసా మ (ప్రయివేట్ పాఠశాలల అసోసియేషన్) ఆద్వర్యంలో పాఠశాలల కరస్పాండెంట్స్‌కు శిక్షణా తరగతులను ఆదివారం నగరంలోని స్థానిక కృష్ణచైతన్య జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ తరగతుల్లో ముఖ ్యఅతిధిగా వరంగ్‌లకు చెందిన డాక్టర్ జే.పరంజ్యోతి పాల్గొని మాట్లాడారు. రానున్న 5 సంవత్సరాల్లో విద్యావ్యవస్థలో వచ్చే మార్పులు, ఆ మార్పులకు అనుగుణంగా స్కూల్ నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను తెలియజేశారు. ప్రభుత్వం చేపట్టబోతున్న నూతన విద్యావిధానానికి అనుగుణంగా పాఠశాలల్లో విధ్యాబోధనలోమార్పులు చేయ్యాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో ప్రయివేట్ స్కూల్స్ ఎదుర్కొంటున్న సమస్యలను, కరోనా సమయంలో పడిన ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకునే దిశగా చర ్యలు తీసుకోవాలని కోరారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్ మాట్లాడుతు ఈ శిక్షణా తరగతుల్లో జిల్లా నలుమూలలనుండి సుమారు 140మందికి పైగా పాఠశాలల నిర్వాహకులు పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. పాఠశాలల నిర్వా హకులు ఎదుర్కొంటున్న సమ్యలను పరిష్కరించే దిశగదా అపుసా మ పనిచేస్తుందని ఆయన స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు వాకాటి విజయ్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శి వెంకట్రామయ్య, కోశాధికారి కృష్ణారావు, రాష్ట్ర ఉపాద్యక్షులు వెంకటరమణారెడ్డి, నగర కార్యదర్శి రమేష్, అభిషేక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.